**ఐ.యన్.సి.ఇ.కోపరేటివ్ సొసైటీ సర్క్యులర్ నెం. 12/2023-24**

# తేది.28-03-2024న ప్రతినిధులతో మహాజనసభ !
# మార్చి 14న స్కూల్ ఆర్.డి 4.11 కోట్ల రూపాయలు చెల్లింపు!
# డిఆర్‌బిఎఫ్ సహాయం రూ.3 లక్షలకు పెంపు !
# సొసైటిలో ఫిక్సెడ్ డిపాజిట్ చేయండి! అధిక వడ్డి పొందండి!

గౌరవ సభ్యులారా! **- ఐ.యన్.సి.ఇ.కోపరేటివ్ సొసైటీ**

మన సొసైటి 2023-24 సంవత్సరపు ద్వితీయార్ధ మహాజన సభను తేది 28-3-2024న గురువారం సాయంత్రం గం॥5:45 ని॥ లకు బొట్టా నరసింగరావు విజ్ఞాన కేంద్రం కాన్ఫరెన్స్ హాల్, పరమేశ్వరి థియేటర్ వెనుక వైపు, హైవే రోడ్‌లో, కంచరపాలెం, విశాఖపట్టణంలో జరుపుటకు పాలకవర్గం నిర్ణయించింది.

మహాజనసభ ఎజెండా : 1) సంతాప తీర్మానం. 2) కార్యదర్శి నివేదిక. 3) **2024-25** ఆర్థిక సంవత్సరపు ప్రతిపాదిత బడ్జెట్‌ను ఆమోదించుట. 4) ప్రమాద, ఆరోగ్య భీమా పథకాలు కొనసాగించుట. 5) డిఆర్‌బిఎఫ్ సహాయాన్ని మూడు లక్షలకు పెంచుట. 6) స్కూల్ ఆర్.డిలను కొనసాగించుట. 7) విద్యా ప్రోత్సాహక బహుమతులను కొనసాగించుట. 8) బకాయిదారుల పై చర్యలు. 9) అధ్యక్షుని అనుమతితో ఇతరములు.

మహాజనసభకు ప్రతినిధులందరూ తప్పక హాజరు కావాలని కోరుతున్నాము. మహాజనసభ నివేదికను సభ్యులందరకూ ఆయా యూనిట్లు, సెంటర్లు/ డిపార్టుమెంటులలో అందజేయడం జరుగుతుంది. నివేదికను చదివి పరిశీలించి ఏమైనా సలహాలు సూచనలు ఉన్నయెడల తేది.26-03-2024 లోగా సొసైటి కార్యాలయానికి వ్రాతపూర్వకంగా గాని ఇమెయిల్ incecs@gmail.com ద్వారా గాని తెలియజేసిన యెడల వారికి మహాజనసభలో వివరణ ఇచ్చుటకు వీలు కలుగుతుంది. మన ప్రతినిధులకు, సభ్యులకు సహకార సంఘాల మీద అవగాహన కలిగించుటలో భాగంగా సొసైటిలు చేసే సేవలు, వాటి అవసరం మరియు ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని భావించి తేది 28-03-2024న సాయంత్రం 7 గంటలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు శ్రీమతి టి. ప్రవీణ గారు, జాయింట్ రిజిస్ట్రారు, జిల్లా సహకారశాఖ అధికారి వారిని ఆహ్వానించడం జరిగింది. వారు కూడా వస్తామని మనకి తెలియజేశారు.

<u>స్కూల్ ఆర్.డి</u> : సొసైటి గత 32 సంవత్సరాల నుండి సభ్యుల పిల్లల చదువులకు సహాయకారిగా స్కూల్ ఆర్ డి పథకాన్ని అమలు జరుపుతున్నది. ఈ పథకంలో చేరిన వారికి 1 శాతం వడ్డీని అధికంగా చెల్లిస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెచ్యూరిటీ అయిన ఆర్ డి పేమెంట్ ను తేది 14-03-2024న సభ్యుల ఖాతాలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ పథకం యొక్క రికవరి ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల జీతంలో మొదలయ్యి జనవరి నెల జీతం వరకు అనగా 10 నెలలు రికవరీలు చేయుట జరుగుతుంది. దీనిపై 8 శాతం వడ్డీని కలిపి సభ్యుల ఖాతాలకు పంపిస్తున్నాము. సభ్యులు వారి యొక్క ఖాతాలను సరిచూసుకుని ఏమైనా తేడాలు ఉంటే సొసైటిని సంప్రదించగలరు.

ఈ పథకాన్ని రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా కొనసాగించాలని పాలకవర్గం నిర్ణయించింది. సభ్యులు కనీసం నెలకు రూ.500/- నుండి రూ.6,000/- లకు మించకుండా డిపాజిట్ చేసుకొనవచ్చును. ఈ పథకంలో ఇప్పటికే ఉన్నవారు కొనసాగుతారు. ఎవరైనా పథకంలో ఉన్న సభ్యులు విరమించుకోవాలనుకొనేవారు, కొత్తగా చేరాలనుకొనేవారు లేదా రికవరీ పెంచాలనుకొనేవారు లేదా తగ్గించుకోవాలనుకొనేవారు తేది 30-03-2024 లోగా సొసైటి కార్యాలయానికి వ్రాతపూర్వకంగా తెలియజేయాలని కోరుచున్నాము. సభ్యులు ఈ పథకంలో చేరటం ద్వారా ప్రయోజనం పొందగలరు.

<u>డిఆర్‌బిఎఫ్ (DRBF)</u> : ఈ పథకానికి ప్రస్తుతం ప్రతి నెల సభ్యులు రూ. 250/- లు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం దీని ద్వారా మరణించిన సభ్యుని కుటుంబ సభ్యులకు రూ. 2,00,000/-ల ఆర్థిక సహాయం అందిస్తున్నాము. డిఆర్‌బిఎఫ్ మరణ సహాయాన్ని పెంచే అవకాశాలు పరిశీలించమని ముగ్గురు సభ్యులతో కమిటి వేసిన సంగతి సభ్యులకు తెలిసిన విషయమే. కమిటి చేసిన సూచనల మేరకు ప్రస్తుతం చెల్లిస్తున్న నెలవారి రుసుము 250 రూపాయలను పెంచకుండానే, మరణ సహాయాన్ని 3,00,000 (మూడు లక్షలు) రూపాయలకు పెంచాలని పాలకవర్గం నిర్ణయించింది. అలాగే ఈ పథకంలో అంతర్భాగంగా ఉన్న రుణమాఫీ పథకాన్ని కొనసాగిస్తూనే, మరణ సహాయ పథకాన్ని (డిబిఎఫ్) ఇందులో అంతర్భాగం చేయాలని కమిటి కొన్ని సూచనలు చేసింది. డి ఆర్ బి ఎఫ్ సహాయం పెంపును మహాజనసభలో ఆమోదం పొందిన అనంతరం తేది 01-04-2024 నుండి అమలు చేయడం జరుగుతుంది.

<u>ఫిక్సెడ్ డిపాజిట్లు</u> : స్కూల్ ఆర్ డి పేమెంట్లుతో పాటు అవసరమైన వారికి లోన్లు సకాలంలో ఇచ్చుటకు నిధులు అవసరం ఉన్నది. అందుకే ఫిక్సెడ్ డిపాజిట్లు సేకరించాలని పాలకవర్గం నిర్ణయించింది. సభ్యులు వారి దగ్గర ఉన్న మిగులు నిధులను సొసైటిలో ఫిక్సెడ్ చేసుకొని అధిక వడ్డీ పొందడంతో పాటు సహచర సొసైటి సభ్యులకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సొసైటికి సరిపడు అవసరమైన నిధులు చేరిన వెంటనే డిపాజిట్లను నిలుపుదల చేయడం జరుగుతుంది. సభ్యులు దీనిని గమనించగలరు.

**అభినందనలతో...** **పాలకవర్గం తరపున**

**యడ్ల అంజని రాజేష్, కార్యదర్శి**

**విశాఖపట్టణం**

**13-03-2024** **ఐఎన్‌సిఇ కోపరేటివ్ సొసైటి**